**సాగర్ బోర్ వెల్స్**

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.

సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్

గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి

బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ

ఫోన్ :7981075683, 9652244869

# రాజధాని వార్తలు

## RAJADHANI VARTALU

For ads Call @ 9985253306,9440662699

ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి త్వరలో మీడియా ప్రతినిధులకు ఇళ్ల స్థలాలు ఇవ్వనున్నారు. 3-11-23 తేదీన సిఎం అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.రాజధాని వార్తలు సంపాదకులు పి.హుస్సేన్ ఖాన్ ఒక ప్రకటనలో సిఎం జగన్ మోహన రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ, జర్నలిస్టులందరూ ప్రభుత్వం ఇవ్వనున్న ప్లాట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అమరావతి, సంపుటి : 8 సంచిక : 42 పేజీలు : 4

Amaravati, Vol: 8, Issue: 42, Pages: 4

ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక వెల : రూ. 2.00

Andhra Pradesh CAPITAL's First Telugu Weekly Price: Rs. 2.00

సోమవారం 06 - ఆదివారం 12, నవంబర్ -2023

Mon 06 - Sun12, Nov-2023

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం :2015

# ముఖ్యమంత్రి వైయస్.జగన్ అధ్యక్షతన రాష్ట్రమంత్రిమండలి (3-10-2023) - తీసుకున్న పలు కీలక నిర్ణయాలు






**రాజధాని వార్తలు, అమరావతి:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం (03-11-2023) సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలను వివరించిన రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, బి.సి.సంక్షేమం , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ

### సంక్షేమపథకాల షెడ్యూల్...

- నవంబరు 7వ తేదీన వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్.
- నవంబరు15 భూపంపిణీ.
- భూమిలేని నిరుపేదలకు అసైన్డ్ భూముల పంపిణీ.
- 22-ఏ జాబితా నుంచి ఇనామ్ భూములు మినహాయింపు.
- ఎస్సీల కోసం శ్మశానవాటికలు ఏర్పాటుకు భూమి.
- ఎస్సీ కార్పొరేషన్ రుణాల ద్వారా భూమి కొనుగోలు చేసిన వారికి ఆ రుణాల మాఫీ చేయడంతో పాటు ఆ భూములు పూర్తి హక్కులు కల్పించడం.
- నవంబరు 28 న విద్యాదీవెన కార్యక్రమం.
- నవంబరు 30న వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీతోఫా కార్యక్రమం.

### ఇతర కీలక నిర్ణయాలు

- ఖరీఫ్ 2023-24 ధాన్యం సేకరణకు మార్క్‌ఫెడ్‌కు రూ.5వేల కోట్ల రుణమంజూరుకు ప్రభుత్వం తరపున అవసరమైన గ్యారంటీ అందించేందుకు కేబినెట్ ఆమోదం. ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్, మార్క్‌ఫెడ్‌ఆధ్వర్యంలో ఖరీఫ్ ధాన్యం సేకరణ.

- రాష్ట్రంలో వివిధ కొత్త పరిశ్రమల ఏర్పాటుకు అనుమతినిస్తూ... ముఖ్యమంత్రి వైయస్.జగన్ అధ్యక్షతన గత నెల 30వ తేదీన స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశం ప్రతిపాదనలకు ఆమోదం తెలిపిన రాష్ట్ర మంత్రిమండలి. రెండు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు స్పెషల్ ప్యాకేజీ ఇవ్వాలన్న ఎస్ఐపీబీ నిర్ణయానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్.

- రహదారుల,భవనాలశాఖలో 467 పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం. అవుట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేయాలని నిర్ణయం. తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల,భవనాలశాఖ పరిధిలో గెస్ట్‌హౌస్‌ల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని సమకూర్చుకోనున్న ఆర్ అండ్ బిశాఖ.

- తూర్పుగోదావరి జిల్లా నల్లజెర్ల, గోపాలపురం, తాళ్లపూడి మండలాలతో కలిపి దేవరాపల్లిలో రవాణాశాఖకు చెందిన యూనిట్ ఆఫీసు ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం. ఈ కార్యాలయంలో అవసరమైన ఒక మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్, ఒక సీనియర్ అసిస్టెంట్, ఒక టెక్నికల్ సపోర్ట్ ఇంజనీర్, ఒక హెూంగార్డు నియామకానికి ఆమోదం.

- శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరంలో 6 మండలాలు(ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, రామగిరి, కనగానపల్లె, సీ కె పల్లె)తో కలిపి రవాణాశాఖకు చెందిన యూనిట్ ఆఫీసు ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం. ఒక మోటారు వెహికల్ ఇన్స్‌ఫెక్టర్, ఒక సీనియర్ అసిస్టెంట్, ఒక జూనియర్‌అసిస్టెంట్, ఒక టెక్నికల్ ఇంజనీరు, ఇద్దరు సెక్యూర్టీ గార్డులు, ముగ్గురు హెూంగార్డుల నియామకానికి కేబినెట్ ఆమోదం.

- జగనన్న సురక్ష కార్యక్రమంపై కేబినెట్‌కు వివరాలు అందించిన అధికారులు. ఇప్పటివరకూ 11710 క్యాంపులు నిర్వహించామని వెల్లడి. 60 లక్షల మంది శిబిరాల వద్దకు వచ్చారని వెల్లడి 6.4 కోట్ల మందికి ఇంటివద్దే వైద్య ర్యాపిడ్ పరీక్షలు. 8,72,212 మందికి కంటి పరీక్షలు చేశామన్న అధికారులు. 5,22,547 మందికి కంటి అద్దాలు ఇచ్చామన్న అధికారులు. 11327 మందికి కంటి చికిత్సలు చేయిస్తున్నామన్న అధికారులు. జగనన్న సురక్ష కార్యక్రమానికి మంచి స్పందన వస్తోందన్న మంత్రులు.వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి మంచి వైద్య సహాయం లభిస్తుందన్న మంత్రులు.

### ఈ కార్యక్రమాన్ని అభినందించిన కేబినెట్

వైద్య పరీక్షల్లో గుర్తించిన వారికి చికిత్స విషయంలో సమగ్రమైన ఫాలో అప్ చేయాలన్న సీఎం. గతంలో ఆరోగ్య శ్రీ చికిత్సలు చేయించుకున్న వారు, శిబిరాల ద్వారా ఆస్పత్రుల్లో చికిత్స అవసరమని భావించిన వారు, తీవ్ర వ్యాధులతో బాధపడుతున్న వారుం ఈ కేటగిరీలకు చెందినవారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్న సీఎం. తీవ్రమైన రోగాలతో బాధపడుతున్నవారిని గుర్తించిన వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్న సీఎం. వారికి అవసరమైన తుదపరి చికిత్సలు కూడా ఆరోగ్య శ్రీ కింద అందించాలన్న సీఎం. ఆస్పత్రులకు వారు వెళ్లేందుకు ప్రయాణ ఖర్చులు కూడా ఇవ్వాలన్న సీఎం.మందులు కూడా సకాలంలో వారికి అందించేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం. చికిత్సలు పూర్తయిన తర్వాతకూడా వారి ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్న సీఎం. జగనన్న సురక్ష శిబిరాలు బాగా జరిగేలా చూడాలని మంత్రులను ఆదేశించిన సీఎం. శిబిరాల్లో గుర్తించిన పేషెంట్లకు మంచి చికిత్స అందేలా చూడాలన్న సీఎం. వారు ట్రీట్‌మెంట్ ముగించుకుని తిరిగి ఇంటి వచ్చాక వారికి మందులు అందేలా, తదుపరి చికిత్స అందించేలా చూడాలన్న సీఎం. ఎవ్వరికీ మందులు అందలేదన్న మాట వినపడకూడదు. ఈ మందులన్నీ ఉచితంగా అందిస్తున్నాం. రిఫరెల్ వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా లేదా ఆస్పత్రికి పంపించాలన్న సీఎం. ప్రయాణ ఖర్చులు కింద రూ.500 అందించాలన్న సీఎం. దీంతోపాటు గ్రామాల్లో గతంలో తీవ్ర రోగాల బారినపడ్డ పేషెంట్లకు కూడా అండగా నిలవాలి. వారికి కావాల్సిన మందులను ఉచితంగా అందించాలి. అవసరమైన పక్షంలో డాక్టర్లకు రిఫరెల్ కూడా చేసే బాధ్యతలను నిర్వర్తించాలి. గతంలో ఆరోగ్య శ్రీకింద చికిత్సలు చేయించుకున్న వారి ఆరోగ్య పరిస్థితులపై కూడా ఆరాతీయాలి. అవసరమనుకుంటే వారినికూడా రిఫరెల్‌కు పంపించాలి. వీరికీ చేయూత నివ్వాలి. ఆరోగ్య సురక్ష కార్యక్రమం అత్యంత ప్రాధాన్యతా కార్యక్రమం. కచ్చితంగా దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. అత్యంత ఖరీదైన మందులుకూడా ఉచితంగా అందించాలి. మంత్రులు అంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి.జనవరి 1 నుంచి ప్రతినెలా నాలుగు క్యాంపులు ప్రతి మండలంలో నిర్వహిస్తారు. నలుగురు స్పెషలిస్టు డాక్టర్లు కూడా ఇందులో పాల్గొంటారు. ప్రతి వారంలో ఒక మండలంలో ఒక గ్రామ సచివాలయంలో క్యాంపు నిర్వహిస్తారు. అందులోకూడా పైన చెప్పిన విధంగా రోగులపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. ఆరోగ్య శ్రీని ఎలా వినియోగించుకోవాలన్న దానిపై ఉధృతంగా ప్రచారం చేపట్టాలి. నవంబర్ 15 నుంచి డిసెంబర్ 15వరకూ మరోసారి ఈ కార్యక్రమం జరుగుతుంది. దిశ యాప్‌ను ఏ రకంగా డౌన్లోడ్ చేశామో, ఆరోగ్య శ్రీ యాప్‌నుకూడా డౌన్లోడ్ చేస్తాం.యాప్ ద్వారా ఎంపానెల్ ఆస్పత్రులు ఎక్కడున్నాయో సులభంగా తెలుసుకోవచ్చు. దీనివల్ల సులభంగా ఆరోగ్య శ్రీ చికిత్సలు అందించవచ్చు. గ్రామాల్లో ఎక్కడా కూడా పౌష్టికాహార లోపంతోకాని, రక్తహీనతతో బాధపడేవారుకాని ఉండకూడదన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. వారికి సరైన ఆహారం, మందులు అందిస్తున్నాం. ఈ కార్యక్రమంపైనాకూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. కంటి సమస్యలతో బాధపడేవారికి కూడా కంటి అద్దాలు ఇస్తున్నాం.

- మార్కాపురం మెడికల్ కాలేజీలో 21 పోస్టులతో నెఫ్రాలజీ డిపార్ట్‌మెంటు ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం. పలాస తరహాలో తీవ్రమైన కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారికి మెరుగైన చికిత్స, అవసరమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన కిడ్నీ పరిశోధనా కేంద్రం, సూపర్ స్పెషాలిటీఆసుపత్రి, డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకూ మంత్రిమండలి ఆమోదం.

- పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మున్సిపాల్టీలో పురపాలకశాఖ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం.
- ప్రభుత్వ బడుల్లో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన, మెరుగైన విద్యను అందించే చర్యల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 6790 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఫ్యూచర్ స్కిల్స్ ఎక్స్‌పర్ట్ నియమించాలన్న పాఠశాల విద్యాశాఖ నిర్ణయానికి ఆమోదం తెలిపిన మంత్రిమండలి. 6,790 ప్రభుత్వ స్కూళ్లలో ఫ్యూచర్ స్కిల్స్‌పై బోధనకోసం ఇంజినీరింగ్ కాలేజీల మ్యాపింగ్ . ట్యాబులు డిజిటల్ పరికరాలు, యాప్‌లు వినియోగంపై విద్యార్థులకు శిక్షణ దీని ఉద్దేశం. అలాగే ఆరో తరగతి నుంచి ప్రతి తరగతి గదిలో పెట్టే ఐఎఫ్‌పీ ప్యానెల్స్ వినియోగంపైనా వీరు శిక్షణ ఇస్తారు. ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే సరిదిద్దుతారు. పరికరాల వినియోగంపై టీచర్లనుంచి, విద్యార్థులనుంచి ఫీడ్ బ్యాక్ ఇస్తారు. వినియోగం తీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తారు సాంకేతికను వినియోగించుకుని విద్యార్థుల సమర్థతలో పెంచేలా చూస్తారు డేటా ప్రైవసీ, సెక్యూరిటీలపై తగిన చర్యలు తీసుకుంటారు.
- 50 ఎకరాల లోపు ఏపీఐఐసీ కేటాయించిన 285 భూకేటాయింపులకు ఆమోదం తెలిపిన మంత్రిమండలి.
- భారీ ప్రాజెక్టులకు వివిధ రకాల రాయితీలను కల్పిస్తూ... స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు ప్రతిపాదలనకు కేబినెట్ ఆమోదం. ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రిక్ బస్ అండ్ ట్రక్ కాంప్లెక్స్ , డీజిల్ బస్ రిట్రో ఫిటింగ్, బ్యాటరీ ఫ్యాక్ అసెంబుల్డ్ చేసే పెప్పర్ మోషన్ సంస్థ. ఇది రూ.4,640 కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 8080 మందికి ఉ పాధి అందించనుంది. దీంతో పాటు ఎస్ఐపీబీ లో తీసుకున్న నిర్ణయాలకూ కేబినెట్ ఆమోదం.
- పరిశ్రమలకు భూ కేటాయింపుల విధానంలో మార్పుకు కేబినెట్ ఆమోదం. పరిశ్రమలకు మరింత అనుకూలత కోసం నిర్ణయం. లీజు విధానం స్థానే సేల్ డీడ్ విధానంలో కేటాయింపు పరిశ్రమలకోసం మాత్రమే ఆభూమిని వినియోగించేలా తగిన షరతులతో ఈ విధానం. పరిశ్రమలు పెట్టేవారికి ఆర్థిక సంస్థలనుంచి వెసులు బాటుకోసమే నిర్ణయం పరిశ్రమలకు భూ కేటాయింపులపై కొత్త పాలసీ రూపకల్పన. న్యూ ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీకి ఆమోదముద్ర వేసిన రాష్ట్ర మంత్రిమండలి.
- అనకాపల్లి జిల్లా పూడిమడక వద్ద గతంలో థర్మల్ పవర్ ప్రాజెక్టుకోసం 1200 ఎకరాలు ఇచ్చిన ఏపీఐఐసీ ఇందులో హైడ్రోజన్ హబ్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం. దీనికోసం సబ్ లీజింగ్‌కు అనుమతి ఇచ్చిన కేబినెట్. రూ. 95వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్న ఎన్‌టీపీసీ. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ఏర్పాటుతో పాటు ఈ రంగంలో మరిన్ని పెట్టుబడులకై ఏపీఐఐసీ ప్రతిపాదనల మేరకు ఎన్‌టీపీసీ లిమిటెడ్‌కు అనుమతులు మంజారు చేస్తూ నిర్ణయం తీసుకున్న మంత్రిమండలి.
- తిరుపతి జిల్లా పేరూరులో ఎంఆర్‌కేఆర్ గ్రూపు హెూటల్ నిర్మాణానికి అదనంగా మరో 2 ఎకరాల భూమిని కేటాయిస్తూ... తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం. వైయస్సార్ జిల్లా గండికోటలోనూ, విశాఖపట్నంలో మేపెయిర్ గ్రూపులకు గతంలో కేటాయించిన భూములు కాకుండా కొత్త సర్వేనెంబర్లలో భూకేటాయింపులు.
- విశాఖపట్నానికి చెందిన అంతర్జాతీయ టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ మైనేనికి గ్రూప్- 1 అధికారిగా నియమించాలన్న ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన మంత్రిమండలి. రెండు ఆసియా క్రీడల్లో పతకాలు గెలిచిన సాకేత్ మైనేని. డేవిస్‌కప్ టీంలో 11 ఏళ్లపాటు కొనసాగిన సాకేత్. 2016 నుంచి 2017 వరకూ ఇండియా నంబర్ 1గా ఉన్న సాకేత్ మైనేని.
- ఏపీ ఫెర్రోఅల్లాయిస్ ప్రోడ్యూసర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు వివిధ రకాల విద్యుత్ డ్యూటీలలో మినహాయింపులు కల్పిస్తూ కేబినెట్ ఆమోదం. ఫెర్రో అల్లాయిస్ కంపెనీలకు ఎలక్ట్రిసిటీ డ్యూటీ నుంచి కొంత మినహాయింపు. స్టీల్ ఇండస్ట్రీలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న ఈ పరిశ్రమలకు తోడ్పాటు నిచ్చేందుకు నిర్ణయం. రూ.766 కోట్ల మేర భారాన్ని మోయనున్న ప్రభుత్వం దాదాపు 50 వేలమంది ఈ పరిశ్రమలపై ఆధారపడి ఉన్నందున నిర్ణయం తీసుకున్న కేబినెట్.

- 902 మెగావాట్ల సామర్థ్యమున్న సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం ఎకోరన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు నంద్యాల, వైఎస్సార్ జిల్లాలలో 5,400 ఎకరాలు లీజు ప్రాతిపదికన కేటాయించాలన్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం. ఏడాదికి రూ.31వేలు ఎకరాకు చెల్లించనున్న కంపెనీ. రెండేళ్లకు 5శాతం చొప్పున పెంపు.
- కర్నూలు జిల్లాలో 800 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఎకోరన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు అనుమతిలిస్తూ కేబినెట్ ఆమోదం.
- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 3.64 శాతం డీఏ (01%--07--%2022 నుంచి) ఇవ్వాలన్న ఆర్థికశాఖ ప్రతిపాదనను రాటిఫై చేసిన కేబినెట్.
- రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని పెన్షనర్లకు, ఫ్యామిలీ పెన్షనర్లకు 3.64 శాతం డీఏ (01-07-2022 నుంచి) ఇవ్వాలన్న ఆర్థికశాఖ ప్రతిపాదనను రాటిఫై చేసిన కేబినెట్.
- రాష్ట్రంలో 100 ఇన్స్‌ఫెక్టర్ ఆఫ్ పోలీసు పోస్టులను భర్తీ చేయాలన్న నిర్ణయానికి ఆమోదం తెలిపిన మంత్రిమండలి. ఇందులో 45 పోస్టులు అప్‌గ్రేడేషన్, 55 సూపర్ న్యూమరరీ పోస్టులు.
- ఏపీ స్టేట్ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీలో 22 పోస్టుల భర్తీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్. విజయవాడతో పాటు విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, కర్నూలులో భర్తీ.
- సమగ్ర కులగణనకు కేబినెట్ ఆమోదం. ఆర్థిక, సామాజిక, విద్యాపరమైన జీవనోపాధి, జనభాసమతుల్యత అన్న అంశాలపై గణన. అణగారిన వర్గాలు మరింత అభ్యున్నతికి ఈ డేటా ఉపయోగపడుతుందన్న సీఎం. ఆర్థిక సామాజిక అభివృద్ధి కల్పించేందుకు దోహదపడుతుందన్న సీఎం. ప్రభుత్వ పథకాలు అందకుండా ఎవరైనా మిగిలిపోయినా కూడా ఈ గణన ద్వారా తెలుస్తుందని, తద్వారా వారు లబ్ధిపొందుతారన్న కేబినెట్. మరిన్ని పేదరిక నిర్మూలనా పథకాలకు, మానవవనరుల అభివృద్ధికి, తారతమ్యాలు తగ్గించేందుకు, అసమానతలు రూప ుమాపేందుకు ఈ డేటా వినియోగపడుతుందన్న సీఎం. కులగణన చేయాలన్న నిర్ణయాన్ని ఆమోదించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రివర్గసభ్యులు.
- ఎంప్లాయి ఫ్రెండ్లీ గవర్నమెంటు అన్న మాటను మరోసారి నిలబెట్టుకుంటూ ప్రభుత్వ సర్వీసులకు సంబంధించిన లోకల్ కేడర్స్ అండ్ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ డ్రాఫ్ట్ ఆర్డర్ 2023కు ఆమోదం. జోనల్ వ్యవస్థలో మార్పులకు కేబినెట్ నిర్ణయం.డిస్ట్రిక్ కేడర్‌గా టీచర్లు, జూనియర్ అసిస్టెంట్లు, సమానస్థాయి, అంతకంటే దిగువ. జోనల్ కేడర్‌గా జూనియర్ అసిస్టెంట్ పైన ఉ న్నవారు. మల్టీజోన్ పరిధిలో సెకండ్ లెవల్ గెజిటెడ్ సమానస్థాయి, డిప్యూటీ కలెక్టర్ సమానస్థాయి వారు. స్టేట్ లెవల్ కేడర్ అంతా మల్టీజోనల్ కిందకు (ఏపీ సెక్రటేరియట్, హెచ్‌ఓడీలు, స్టేట్ లెవల్ ఇనిస్టిట్యూషన్స్, కేపిటల్ ఏరియాలో పోలిస్ కమిషనరేట్ మినహాయిస్తే) దీనివల్ల 95శాతం పోస్టులు ఆయా స్థానికులకే చెందుతాయి. స్థానిక వ్యక్తులకు కనీస విద్యార్హత స్థాయి 10నుంచి 7కు తగ్గింపు. ప్రస్తుతం ఉన్న నాలుగు జోన్లను ఆరు జోన్లకు మారుస్తూ నిర్ణయం. వీటితోపాటు రెండు మల్టీ జోన్లు.
- కర్నూలులో సెకండ్ నేషనల్ లా యూనివర్సిటీ, స్టేట్ క్వాజీ జ్యుడీషియల్ అండ్ లీగల్ ఇనిస్టిట్యూషన్స్ ఏర్పాటుకు అవసరమైన మరో 100 ఎకరాల భూమిని కేటాయించాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం. ఇప్పటికే వీటికోసం 50 ఎకరాల భూమి కేటాయించిన ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కన్జూమర్ డిస్‌ప్యూట్ రిడ్రెసల్ కమిషన్, ఏపీ లీగల్ మెట్రాలజీ కమిషన్, ఏపీ లేబర్ కమిషన్, ఏపీ వ్యాట్ అప్పిలేట్ ట్రిబ్యునల్, ఏపీ వక్ఫ్‌బోర్డు, లోకాయుక్త తదితర సంస్థలకు ఉపయోగం.
- దేవాదాయశాఖలో కేడర్‌ను బలోపేతం చేసేందుకు దేవాదాయశాఖ కమిషనర్ పరిధిలో ఒక డిప్యూటీ కమిషనర్ పోస్టు ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం. ఆయా దేవాలయాలు ఆర్జించే ఆదాయాలు ఆధారంగా ఏర్పాటు చేసే పోస్టులకు సంబంధించిన ఆదాయపరిమితిని పెంచిన నిర్ణయానికి కేబినెట్ ఆమోదం. గతంలో డిప్యూటీ కమిషనర్ పరిధిలో రూ.50 లక్షల నుంచి రూ.1 కోటి వరకు ఉంటే ఇప్పుడు దానిని రూ.7 నుంచి రూ.12 కోట్లకు పరిమితి పెంపు. జాయింట్ కమిషనర్ పరిధిలో గతంలో రూ.1 కోటి ఉంటే దానిని రూ.12 కోట్లు కంటే ఎక్కువ పరిమితి పెంపు.
- విశాఖపట్నం జిల్లాలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ఇళ్ల పట్టాల లబ్ధిదారులకు స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, యూజర్ ఛార్జీల నుంచి మినహాయింపు ఇవ్వాలన్న ప్రతిపాదనను ఆమోదించిన మంత్రిమండలి.
- పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాల పునరావాసంలో భాగంగా... ఏలూరు జిల్లా పరిధిలో పోలవరం, వేలేరుపాడు, కుకునూరు మండలాల పరిధిలో 12,984 కుటుంబాలకు, రాజమహేంద్రవరం జిల్లాలో దేవీపట్నం, కూనవరం, వరరామచంద్రపురం మండలాల్లో 3,823 కుటుంబాలకు కేటాయించి ఇళ్ల పట్టాలకు రిజిస్ట్రేషన్, భూమి కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయ భూమి కేటాయింపునకు సంబంధించిన రిజిస్ట్రేషన్‌ను ఉచితంగా చేయాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం.
- కర్నూలు జిల్లా ఓర్వకల్లులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు 4.12 ఎకరాల భూమిని కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం.

- ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లెలో ఏపీఐఐసీకి 2.92 ఎకరాల భూమిని కేటాయించాలన్న నిర్ణయానికి కేబినెట్ ఆమోదం.

- శ్రీకాకుళం, విశాఖపట్నం, నెల్లూరు, అన్నమయ్య జిల్లాల్లో వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు అసరమైన భూమిని కేటాయించాలన్న ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం.
- నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం రావూరులో 39.08 ఎకరాల భూమిని రామాయపట్నం నాన్ మేజర్ పోర్టు నిర్మాణం కోసం ఏపీ మారిటైమ్ బోర్డుకు కేటాయించాలన్న ప్రతిపాదనకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్.
- జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలన్న ప్రతిపాదనకు అంగీకారం తెలిపిన రాష్ట్ర మంత్రిమండలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అక్రిడేటెడ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్.

- విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం నరవలో ప్రముఖ జానపదకళాకారుడు దివంగత వంగపండు ప్రసాదరావు సతీమణి శ్రీమతి వంగపండు విజయలక్ష్మికి 1000 గజాల ఇంటిస్థలం కేటాయించాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం.

రాజధాని వార్తలు

## ఆగంతకులను కోర్టులు త్వరగా, కఠినంగా శిక్షించాలని...

మనలో చాల మంది బాధ్యతా రహితంగానే ప్రవర్తిస్తున్నాం. నెల్లూరు జిల్లా కావలి నగర శివార్లలో ఇటీవల ఏపియస్ఆర్టీసీ బస్సు డ్రైవేర్ను ఏకాకి చేసి కొడుతున్నప్పటికీ బస్సులోని ప్రయాణికులెవ్వరూ ఆపటానికి ప్రయిత్నించకపోగా ప్రేక్షకులు గానే ఉండి పోయారు. ఆగంతుకుల దగ్గిర ఆయుధాలు లేనట్లు గానే ఉంది. చేతులు కాళ్ళ తోనే డ్రైవేర్ను కొట్టారు. ఆపీర్టీసీ బస్సు లోని ప్రయాణికులు ఓ 10 మంది కలిసి ఆగంతుకులను అడ్డుకొవలసింది. ఎవరో వీడియో తీశారు. దీంతో ఆగంతకులు పట్టుకోవటానికి సహకరించింది . ఈ సంఘటనలో సాటి వ్యక్తిని సహకరించుకోలేని సమాజ పరిస్థితి మనకు కనపడుతోంది . మనదాకా వచ్చేవరకు స్పందించని బాధ్యతా రహితమైన పౌరులు ఉన్నారు. ప్రజలకు కొంచెం తెగువ ఉంటె బాగుండేది. డ్రైవర్ దెబ్బలనుండి కాపాడబడేవారు.

నెల్లూరు జిల్లా కావలి నగర శివార్లలో ఇటీవల జరిగిన ఈ ఘటన తెలిసి నెటిజన్లు విస్తుపోయారు. బస్సు డ్రైవర్‌ను కొట్టిన ఆగంతకులను కఠినంగా శిక్షించమని సోషల్ మీడియా లో అనేక పోస్టులు పెడుతున్నారు. బస్సు డ్రైవర్ తన దారిలో వెళ్లేందుకు ప్రయత్నించి ఎదురుగా ఉన్న కారుకు హారన్ మోగించినట్లు అధికారులు చెబుతున్నారు. కారులో వెళ్లేవాడు హారన్ మోగించినందుకు కోపంతో డ్రైవర్‌ని చితకబాదారు. ఆ తర్వాత స్థానిక కానిస్టేబుల్ ద్వారా విషయాన్ని అక్కడే పరిష్కరించారు.

అయితే కారులో ఉన్న వ్యక్తులు తమ స్నేహితులను పిలిచి కావలి నగర శివార్ల వరకు బస్సును వెంబడించి బస్సును ఆపారు. అనంతరం బస్సు డ్రైవర్‌ను బస్సులో నుంచి బయటకు లాగి దాదాపు 14 మంది కనికరం లేకుండా కొట్టారు. వృద్ధుడైన ఒక సహ ప్రయాణీకుడు అభ్యంతరం చెప్పడానికి ప్రయత్నించాడు, అతన్ని కూడా కొట్టాడు. ఇది అనాగరిక చర్య. పోలీసుల విచారణలో వీరిపై వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. కావలి ప్రాంత న్యాయవాదులు ఈ రౌడీల కోసం కోర్టులలో వాదించబోమని చెప్పడం స్వాగతించదగ్గ చర్య. అలాగే రాష్ట్రంలో చాలా మంది రౌడీలకు మద్దతిచ్చే రాజకీయ పెద్దల నుంచి ప్రభుత్వం ఎలాంటి ఒత్తిడికి లోనుకాకూడదు.

అలాగే ఏపియస్ఆర్టీసీ బస్సు లలో పెప్పర్ స్ప్రే పెడితే కొంతవరకు ఆత్మరక్షణ కు ఉపయోగపడవచ్చు. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించవచ్చు. బాధ్యతా హితమైన పౌరులు పౌర సేవ పై కొంచెం దృష్టి పెట్టి ఇలాంటి సంఘటలు జరిగినప్పుడు బాధ్యతా గా వ్యవహరించా లని కోరుతున్నా. డ్రైవర్‌ను కొట్టిన ఆగంతకుల ను కోర్టులు త్వరగా , కఠినంగా శిక్షించాలని ఆశిస్తున్నాను. ఈ శిక్ష ఇతర రౌడీ మూకలు భయపడే సందేశంగా ఉండాలి.

# చంద్రబాబు దొంగల ముఠా పై సిఐడి మరో కేసు

- రూ 10 వేల కోట్ల ఇసుక దోపిడీ చేసిన చంద్రబాబు దొంగల ముఠా పై సిఐడి మరో కేసు - అంకంరెడ్డి నారాయణమూర్తి

“ఉచిత ఇసుక” అనే మోసపూరిత విధానంతో, చంద్రబాబు ప్రభుత్వం, 2016 నుండి 2019 వరకు, యథేచ్ఛగా ఇసుక దోపిడీకి పాల్పడ్డ గుట్టును రట్టు చేస్తూ, రాష్ట్ర ఖజానాకు రావలసిన రూ 1000కోట్లకు గండి కొట్టడమే గాక, ఏకంగా రూ10 వేల కోట్ల విలువైన ఇసుక దోపిడీకి,టిడిపి దొంగల ముఠా పాల్పడిందని సిఐడి ఆరోపిస్తూ, విజయవాడ ఏసీబీ కోర్టులో మరో పిటిషన్ దాఖలు చేసిందని, నవరత్నాలు ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి తెలియజేశారు.రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ,(ఏపీఎండిసి) డైరెక్టర్ వీజీ వెంకటరెడ్డి ఫిర్యాదు మేరకు,ఆనాటి గనుల శాఖ మంత్రిని పీతల సుజాతను ఏ-1 గా, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఏ-2 గా, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను ఏ -3 గా, ఆనాటి జల వనరుల శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఏ-4 గా, మరికొందరిని ఏ-5 గా పేర్కొంటూ, వీరిపై సెక్షన్లు 120%ఎ%,409 రెడ్ విత్ 34, అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 13(1)(డి) రెడ్ విత్ 13 (2) ప్రకారం అభియోగాలు నమోదు చేశారన్నారు.

కేంద్ర ప్రభుత్వ గ్రీన్ ట్రిబ్యునల్ విధివిధానాలను ఉల్లంఘించి, క్యాబినెట్ ఆమోదం కూడా లేకుండా, కేవలం ఓ ప్రత్యేక మెమో నెంబర్ 3066 ద్వారా, పదేళ్ల తర్వాత 2014లో అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు ధన దాహం తో యథేచ్ఛగా ఈ ఇసుక దోపిడీకి ఒక ప్రణాళిక ప్రకారం పాల్పడ్డ తీరును, సిఐడి పక్కా ఆధారాలతో కేసులు నమోదు చేసిందన్నారు. తొలుత బాబు ప్రభుత్వం ఇసుక విధానాన్ని పునః సమీక్షించాలనే నెపంతో, క్యాబినెట్ కమిటీ వేసి, దాని సిఫారసుల మేరకు జీవో నెంబర్లు 19, 20 లు జారీ చేసినా, ఇసుక దాహం తీరని చంద్రబాబు,అపరిమిత అక్రమాదాయం కోసం ఉచిత ఇసుక విధానమంటూ, మోసపూరితంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని ఇసుక రీచ్ లను మంత్రివర్గ సభ్యులు, ఎమ్మెల్యేలు,తన బినామీలు, అనుయాయులకు అప్పజెప్పి, నరమానవులెవ్వరిని ఇసుక రీచ్ల వద్దకు రానీయకుండా,పగడ్బందీ ఏర్పాట్లు చేసుకుని, అడ్డు అదుపు లేకుండా ఇసుకను కొల్లగొట్టారన్నారు.

2019లో జగనన్న ప్రభుత్వం వచ్చినాక గ్రీన్ ట్రిబ్యునల్ మార్గదర్శకాలను పాటిస్తూ తెచ్చిన కొత్త ఇసుక విధానం వల్ల, 2020 నుండి 2022 వరకు రాష్ట్ర ఖజానాకు రూ 766 కోట్ల ఆదాయం రాగా, ఆ ప్రకారం చూస్తే టిడిపి ప్రభుత్వ హయాంలో ఉచిత ఇసుక విధానం ముసుగులో 2016 నుండి 2019 వరకు కనీసం రూ వెయ్యి కోట్ల ఆదాయం, రాష్ట్ర ఖజానాకు రావాల్సింది రాకుండా గండి పడిందన్నారు.ఇలా ఎవరికి ఇష్టమైన రీతినవారు వేల ట్రక్కులలో, లక్షల టన్నుల ఇసుకను త్రవ్వకు పోయారన్నారు. ఆనాడు ఈ అక్రమ ఇసుక త్రవ్వకాలను ప్రశ్నించినందుకే టిడిపి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ బరితెగించి, తహసిల్దార్ వనజాక్షిని జుట్టు పట్టుకొని మరీ దాడికి పాల్పడడం మనందరికీ తెలుసన్నారు. ఆనాటి ప్రభుత్వ అవినీతి, అక్రమాలు, అన్యాయాలు, దురాగతాలను వెలికితీస్తూ, పక్కా ఆధారాలతో సిఐడి కోర్టుల్లో కేసులు వేయడం, ఆ కేసులపై అన్ని స్థాయిల కోర్టులకెక్కి, బెయిలు కోసం టిడిపి నేతలు ప్రయత్నిస్తూ ఉండటం మనకు తెలుసన్నారు. వీరి అవినీతి బాగోతం బయటపడటంతో ఎలా తప్పించుకోవాలో అర్థం కాక కొందరు విదేశాలకు పారిపోవడం, బాబుతో సహా కొందరు జైళ్లలో మగ్గటం, మరికొందరు బెయిళ్ళ కోసం కోర్టులచుట్టూ తిరగడం నేడు జరుగుతున్న విషయాలు మనందరం ప్రతిరోజూ టీవీలలో,పత్రికల్లో చూస్తూనే ఉన్నామన్నారు.

RAJADHANIVARTALU.COM

మీడియా ప్రతినిధులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి శ్రీ వై. ఎస్. జగన్ మోహనరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడంపట్ల సి. ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. ఇందుకు ముఖ్యమంత్రి శ్రీ జగన్ మోహన రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఇస్తోన్న ఇళ్ల స్థలాలను సద్వినియోగంచేసుకోవాలని ఛైర్మన్ మీడియా ప్రతినిధులకు పిలుపునిచ్చారు.

## ఆంధ్రా సన్న బియ్యానికి డిమాండు ఎక్కువ

- తెలంగాణాలో లావు రకం ధాన్యం పండుతుంది, నూక శాతం ఎక్కువగా ఉంటుంది
- హైద్రాబాదు, చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు ఆంధ్రా సన్న బియ్యాన్నే తింటున్నారు
- రాష్ట్రంలో రైతులు పండించే ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నది
- రెండు మూడు రోజుల్లోనే రైతులకు చెల్లింపులు చేయడం జరుగుచున్నది
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖను దేశంలోనే అత్యుత్తమైన శాఖగా తీర్చిదిద్దాం
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

అమరావతి: ఆంధ్రా సన్న బియ్యానికి చుట్టు ప్రక్కల రాష్ట్రాల్లో మంచి డిమాండు ఉండటం వల్ల పోటీపడి మరీ ఎక్కువ రేటుకు కొనుగోలు చేసుకోవడం జరుగుచున్నదని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తెలిపారు. ప్రత్యేకించి తెలంగాణాలో లావు రకం ధాన్యం పండుతుందని, నూక శాతం కూడా ఎక్కువగా ఉండటం వల్ల, హైదరాబాదు చుట్టు ప్రక్కల ప్రజలు ఆంధ్రా సన్న బియ్యాన్నే తినడం జరుగుచున్నదన్నారు.

శుక్రవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్ లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆంధ్రా బియ్యాన్ని మేమే కొనుగోలు చేస్తున్నామని చేసిన ప్రకటనను ఆయన ఖండించారు.

# గతేడాది కన్నా మెరుగ్గా బ్యాంకర్ల 2023-24 ఏడాది రుణ ప్రణాళిక లక్ష్య సాధన

- ఆంధ్రప్రదేశ్ పనితీరు పట్ల కేంద్ర ప్రభుత్వం ప్రశంసలు: ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్
- గతేడాది కన్నా మెరుగ్గా బ్యాంకర్ల 2023-24 ఏడాది రుణ ప్రణాళిక లక్ష్య సాధన
- ఎమ్ఎస్ఎమ్ఈలకు మరింత విరివిగా రుణాలివ్వాలన్న ఆర్థిక మంత్రి
- పీఎం ముద్ర, స్టాండప్ ఇండియాపై బ్యాంకర్లు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి
- అర్హులైన పేదలు సులభంగా రుణాలు పొందేలా బ్యాంకర్లు చొరవ చూపాలి

**అమరావతి:** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అధ్యక్షతన స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశమైంది. సోమవారం వెలగపూడి సచివాలయంలోని 5వ బ్లాక్ లో జరిగిన సమావేశంలో ఆర్థి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ..2023-24 ఆర్థిక ఏడాదికి గానూ బ్యాంకింగ్ రుణ ప్రణాళిక లక్ష్యం గతేడాది (రూ.1.40లక్షల కోట్లు) కన్నా 20 శాతం ఎక్కువగా రూ.1.68 లక్షల కోట్లు నమోదు చేయడం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, బ్యాంకింగ్ అధికారులను మంత్రి బుగ్గన అభినందించారు. ఏపీ ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరడంలో మెరుగ్గా ఉందని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి భగవత్ కృష్ణారావ్ కరాద్ మెచ్చుకున్నట్లు మంత్రి బుగ్గన స్పష్టం చేశారు. ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలు కల్పించే ఎమ్ఎస్ఎమ్ఈలకు రుణాలను విరివిగా ఇవ్వాలని బ్యాంకర్లను మంత్రి బుగ్గన ఆదేశించారు. పీఎం ముద్ర, స్టాండప్ ఇండియా సంబంధిత పథకాలకు రుణాలపై బ్యాంకర్లు మరింత దృష్టి సారించాలని వెల్లడించారు.

ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి, పీఎంఎఫ్ఎమ్ఈల ద్వారా చిరు వ్యాపారులకు రుణాలిచ్చే పథకానికి మరింత ప్రాధాన్యతనివ్వాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు.ఎక్కువ జాప్యం జరగకుండా దరఖాస్తులను వేగంగా పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలన్నారు. ఈ ఏడాది మార్చి ఆఖరు వరకూ డిపాజిట్లు రూ.4,56,961 కోట్లు కాగా గత తర్వాత 3 నెలల్లో 3.69 శాతం పెరిగి డిపాజిట్లు రూ.4,73,806గా నమోదైనట్లు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేశారు.పీఎంఎఫ్ఎంఈ పథకాన్ని 8వ తరగతి అర్హత, ఒక జిల్లా - ఒక వస్తువు వంటివి తొలగించడం వంటి వాటితో సరళతరం చేసిన నేపథ్యంలో.. 18 ఏళ్లు నిండిన అందరికీ రుణసదుపాయం కల్పించడంలో వేగం పెంచాలన్నారు.

జూన్ ఆఖరు నాటికి, రాష్ట్రంలోని 67,422 మంది కౌలు రైతులకు రూ.517.86 కోట్లు ఆర్థిక సాయం అందించినట్లు మంత్రి స్పష్టం చేశారు. కౌలు రైతులకు సాయమందించడంలో వ్యవసాయ శాఖతో అనుసంధానమై ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యం చేరడానికి బ్యాంకర్ల నుంచి మరింత సహకారం కావాలన్నారు. వైఎస్ జగనన్న నగర్ లకు సంబంధించి గృహ నిర్మాణం చేసుకునే వారికి రుణ సదుపాయం కల్పించే లక్ష్యం రూ.2,464.72 కోట్లు (60 శాతం) చేరామన్నారు. సిబిబిఎల్ (సిబిల్) స్కోర్, వయస్సు వగైరా కారణాలతో ఎక్కువగా దరఖాస్తులు పక్కనపెడుతున్న నేపథ్యంలో దీన్ని పరిష్కరించి ప్రభుత్వ లక్ష్యం చేరడంలో భాగస్వామ్యం కావాలని మంత్రి బుగ్గన తెలిపారు. సెర్ప్ కి సంబంధించిన ఎస్.హెచ్.జీ బ్యాంక్ లింకేజీల ద్వారా ఇప్పటి వరకూ రూ.4,286 కోట్లు మాత్రమే రుణాలిచ్చినట్లు మంత్రి చెప్పారు..దీనిపై మరింత ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. రూ.3 లక్షల వరకూ డ్వాక్రా మహిళా సంఘాలు తీసుకునే రుణాలపై వడ్డీని తగ్గించే అంశంపై నిర్ణయం తీసుకోవాలన్నారు. తీసుకున్న అప్పులను తిరిగి చెల్లించే విధంగా నవరత్నాలు పేదలందరికీ ఇచ్చే రుణ పథకాలైన వైఎస్ఆర్ వడ్డీ లేని రుణాలు, పావలా వడ్డీ కార్యక్రమాలలో పేద మహిళలకు వడ్డీ భారం తగ్గించే అంశంపైనా చొరవతీసుకోవాలన్నారు.

ఎస్ఎల్బీసీ సమావేశానికి హాజరైన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇడి రామ సుబ్రమణియన్,ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, ఆర్థికశాఖ కార్యదర్శి సత్యనారాయణ, చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత, సెర్ప్ సిఇఓ ఇంతియాజ్, ఆర్బిఐ జియం.ఆర్కె మహానా, ఎస్ఎల్బిసి కన్వీనర్ ఎం.రవీంద్రబాబు,నాబార్డు సిజిఎం ఎంఆర్.గోపాల్, యుబిఐ జియం.గుణానంద్ గామి,ఎజియం ఈ.రాజు బాబు,ఇంకా వివిధ బ్యాంకుల రాష్ట్ర స్థాయి కోఆర్డినేటర్లు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.






## దాతృత్వాన్ని చాటుదాం - మానవత్వాన్ని పెంపొందించుకుందాం

**రాజధాని వార్తలు, అమరావతి:** ప్రపంచములో అభివృద్ధి చెందిన దేశాలలో ధనవంతులు దాతృత్వాన్ని చాటుతూ మానవత్వముతో అత్యంత పేదలను ఆదుకుంటున్నారు. మనదేశంలో ఏడేల్ గివ్ హారున్ సంస్థ సర్వే ప్రకారం హెచ్.సి.ఎల్ వ్యవస్థాపకులు శివనాడార్ ప్రతిరోజు 5.6 కోట్లు దానము చేస్తూ అగ్రభాగాన ఉన్నారు. ద్వితీయ భాగాన విప్రో సంస్థకు చెందిన అజీమ్ ప్రేమ్ జీ 2022 - 23లో 1774 కోట్లు దానం చేశారు.

తర్వాత స్థానాల్లో ముకేశ్ అంబానీ కుమార్, మంగళము బిర్లా, గౌతమ్ ఆదానీలు ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో దివీస్ లేబరేటరీస్ కు చెందిన మురళీ దివి 22 కోట్లు, అరబిందో ఫార్మా కి చెందిన పి.వి.రాం ప్రసాద్ రెడ్డి కుటుంబము 14 కోట్లు,డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ కి చెందిన కె.సతీష్ రెడ్డి కుటుంబము 7 కోట్లు మాత్రమే విరాళాలు ఇచ్చినట్లుగా ఎడల్ గివ్ హారున్ ప్రకటించింది. ఈ వివరాలను పరిశీలిస్తే తెలుగు రాష్ట్రాలలో దాతృత్వం తక్కువ స్థాయిలో ఉందని అర్థమవుతుంది.

గుంటూరు నగరంలో దశాబ్ద కాలంగా మానసిక వికలాంగుల ఆశ్రమము గోరంట్ల వద్దగల సర్వే నిలయం దగ్గర 75 మంది మానసిక వికలాంగులతో నడుస్తుంది. 5 సంవత్సరాల పిల్లవాడి నుండి 80 సంవత్సరాల వృద్దుల వరకు అత్యంత బాధాకర పరిస్థితులలో జీవిస్తున్నారు. కార్మెల్ సేవాసదన్ నేతృత్వంలో సరైన నిధులు లేక అనేక ఇబ్బందులతో మానసిక వికలాంగుల ఆశ్రమము కొనసాగుచున్నది.

ఈ ఆశ్రమమును అభివృద్ధి చేసి అన్ని కనీస వసతులు కల్పించి మానసిక వికలాంగులను ఆదుకుందాము. ఈనెల 5వ తేది ఆదివారం ఉదయం 11 గంటలకు గోరంట్ల సమీపంలో గల మూడవ భాష్యం హాస్టల్ వద్ద సర్వే నిలయంలో ఉన్న మానసిక వికలాంగుల ఆశ్రయము కార్మెల్ సేవా సదన్ ను సందర్శిద్దాము. నిర్భాగ్యులైన 75 మంది మానసిక వికలాంగులతో ముచ్చటించి వారి సమస్యలను తెలుసుకొని ఆదుకుందాము.

మన పుట్టినరోజులు, మన పూర్వీకుల వర్ధంతులు, వివాహ వేడుకలు ఈ ఆశ్రమంలో జరుపుకొని వారిని ఆశీర్వదిద్దాము. దాతృత్వాన్ని చాటుదాం మానవత్వాన్ని కాపాడుదాం. ఆసక్తిగలవారు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి రాష్ట్ర అధ్యక్షులు, జనచైతన్య వేదిక సెల్ నెంబర్ - 9949930670, ఏనుగుల రమణ సెల్ నెంబర్ - 9848133792 నంబర్లను సంప్రదించగలరు.

## అస్తవ్యస్తంగా విద్యా వ్యవస్థ - డా.ఎన్. తులసి రెడ్డి

ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల ఫలితంగా విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని రాజ్యసభ మాజీ సభ్యులు డా.ఎన్.తులసి రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 31వ తేదీ సాయంత్రం గుంటూరు లోని జనచైతన్య వేదిక హాలులో విద్యా రంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాల ప్రభావం పై జరిగిన చర్చాగోష్టికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రధాన వక్తగా పాల్గొన్న డా.ఎన్.తులసి రెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత 55 నెలలుగా ఒక్క డిఎస్సి నిర్వహించలేదని 3,4,5 తరగతుల విద్యార్థులను హైస్కూల్ కు మార్చడం వలన మరియు ప్రాథమిక పాఠశాలలో తెలుగు మీడియం రద్దుచేయటం వలన ఈ సంవత్సరం 6,41,286 మంది ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తగ్గారని అన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలలు 9600లకు పెరిగాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానం ఫలితంగా తెలుగు భాష మృతభాషగా మారుతుందన్నారు. హైస్కూల్ స్థాయిలో కూడా విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ కు అలవాటు పడుతూ ప్రమాద పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయన్నారు.

శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 2020 నూతన విద్యా విధానం కాషాయీకరణకు, కార్పోరేటీకరణకు దోహదిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ స్పష్టత లేని నిర్ణయాల వల్ల విద్యారంగం నష్టపోతుందని అన్నారు. రాష్ట్రంలోని 17 ప్రభుత్వ యూనివర్శిటీలలో 5వేల ప్రొఫెసర్ పోస్ట్ లు గత 10 సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నాయని , యూనివర్శిటీ లలో విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయన్నారు.

జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ప్రాథమిక విద్యలో మూడవ తరగతి నుండే టోఫెల్, ఐబి సిలబస్ ప్రవేశపెట్టాలనే ప్రభుత్వ నిర్ణయం హాస్యాస్పదంగా ఉందన్నారు. సాంకేతిక విద్యను ప్రోత్సహించి విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించే కృషి సక్రమంగా జరగటం లేదన్నారు. అక్షరాస్యత లో ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో 32వ స్థానంలో ఉందని అక్షరాస్యత పెంపుదల కోసం ఎలాంటి కృషి జరగటం లేదన్నారు. ఎయిడెడ్ విద్యాసంస్థలలో ప్రభుత్వ గ్రాంట్లు ఆపటం వలన ఆ సంస్థలు నిర్వీర్యమయినాయన్నారు.

శాసనమండలి మాజీ సభ్యులు కత్తి నరసింహా రెడ్డి ప్రసంగిస్తూ జాతీయ స్థూల ఉత్పత్తిలో విద్యకోసం ఆరు శాతం కేటాయించాలని కొఠారి కమీషన్ పేర్కొన్నా నేటికీ మూడు శాతం లోపే కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తుందన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో, విద్యావేత్తలతో ఎలాంటి సమీక్షలు నిర్వహించకుండా హడావిడిగా తప్పుడు నిర్ణయాలు చేస్తుందని తెలిపారు. ప్రపంచంలో అత్యున్నత స్థాయిలో ఉన్న వంద విద్యాసంస్థలలో ఒక్క సంస్థ కూడా ఇండియాలో లేదని , పరిశోధన రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని తెలిపారు.

ఈ చర్చాగోష్టి లో మానవత చైర్మెన్ పావులూరి రమేష్, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి.ఎ.ఆర్ సుబ్రహ్మణ్యం, సామాజిక ఉద్యమకారులు ఎన్.బ్రహ్మయ్య తదితరులు ప్రసంగించారు.

### నారా లోకేష్ సహకారంతో...

- **నారా లోకేష్ సహకారంతో మంగళగిరి లో చిరువ్యాపారులకు టిఫిన్, తోపుడు బండ్లు,శ్రామికులకు వెల్డింగ్ మెషిన్ లు,ఇస్త్రీ బండి,నాయీబ్రాహ్మణ సోదరులకు సెలూన్ చైర్ లు పంపిణీ**
- **ఇద్దరికీ టిఫిన్ బండ్లు,ముగ్గురికి తోపుడు బండ్లు, రెండు సెలూన్ చైర్ లు, ముగ్గురికి వెల్డింగ్ మెషిన్ లు, ఒక్కరికి ఇస్త్రీ బండి పంపిణీ చేసిన స్థానిక నాయకులు, నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**

మంగళగిరి:తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణంలోని 11 మందికి టిఫిన్, తోపుడు బండ్లు, సెలూన్ చైర్ లు, ఇస్త్రీ బండి, వెల్డింగ్ మెషిన్ లను పంపిణీ చేశారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద స్థానిక నాయకులు బండ్లను, వెల్డింగ్ మెషిన్, బార్బర్ చైర్ లను లబ్ధిదారులకు అందజేశారు. బత్తుల సరస్వతి, షేక్ దరియాబి లకు టిఫిన్ బండ్లు అందించగా మార్కపూడి లలిత, చింత శ్రీనివాసరావు, అత్తలూరి సుజాత లకు తోపుడు బండ్లును, ఇంటూరి హనుమంతరావు, తెంపల్లి అనిల్ కుమార్ లకు సెలూన్ చైర్ లను, కుర్చేటి అనంతరామయ్య కు ఇస్త్రీ బండిని, షేక్ ఫిరోజ్, జంజనం జితేంద్ర, షేక్ జానీబాషా లకు వెల్డింగ్ మెషిన్ లను అందజేశారు.

## ముసాయిదా ఓటర్ల జాబితాలో ఉన్న లోపాలను సరిదిద్దండి - జనచైతన్య వేదిక

గుంటూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఈనెల 27వ తేదీన ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాను అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు పరిశీలించి ఓట్ల అక్రమాలను నివారించి స్వచ్ఛమైన ఓటర్ల రూపకల్పనకు కృషి చేయాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

2024 జనవరి 1 నాటికి 18ఏళ్ళు నిండిన ఎవరైనా ఓటుహక్కు కోసం డిసెంబరు 9 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ సదవకాశాన్ని యువత వినియోగించుకోవాలని కోరారు. ఈ ఏడాది 15.84 లక్షల ఓట్లను కొత్తగా చేర్చుకోవడం 13.48 లక్షల ఓట్లు తొలగించడం ద్వారా ఓటర్ల సంఖ్య అదనంగా 2.36 లక్షల మంది అదనంగా పెరిగినారని వివరించారు.

ఫాము 7 అక్రమంగా దాఖలు చేయడం వలన లక్షలాది ఓట్లు కొల్పోయామని అనేక ఆరోపణలు వెల్లువెత్తిన సందర్భంగా పర్చూరు, ఉరవకొండ నియోజకవర్గాలలో ఉన్నత అధికారులను సస్పెండ్ చేశారని ఈ నేపథ్యంలో ఏ అధికారి కూడా అక్రమాలకు పాల్పడవద్దని హితవుపలికారు. డిసెంబరు 9 వరకు ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను స్వీకరిస్తారని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు.

నవంబర్ 4,5 తేదీలలో మరియు డిసెంబరు 2,3 తేదీలలో బూత్ లెవల్ అధికారులు ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారని తెలిపారు.

ఓటర్ల జాబితా స్వచ్ఛందంగా ఉంటే ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా జరిగి ఓటింగ్ శాతం గణనీయంగా పెరుతుందన్నారు. ఎన్నికల విధులలో వాలంటీర్లను, సచివాలయ సిబ్బందిని వినియోగించుకోకుండా అనుభవం ఉన్న ఉపాధ్యాయులను, అధ్యాపకులను, గెజిటెడ్ ఆఫీసర్లను వినియోగించుకోవాలని జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుందన్నారు.

RAJADHANIVARTALU.COM

## సజ్జలకు సాంబార్ అన్నం మీద ఉన్న శ్రద్ధ సబ్జెక్ట్ పై ఉండదు

- **సజ్జలకు సాంబార్ అన్నం మీద ఉన్న శ్రద్ధ సబ్జెక్ట్ పై ఉండదు**
- **జగన్ కి ఉన్న పిచ్చి ముదిరి చంద్రబాబుపై రోజుకొక అక్రమ కేసు పెడుతున్నారు**
- **సామాజిక న్యాయం అంటూ దళిత మహిళానేత అక్రమ కేసు పెట్టడం ఏ న్యాయం?**
- **ఎన్నికల్లో నిజాయితీగా గెలిచే సత్తా లేకనే జగన్ రెడ్డి కుట్ర రాజకీయాలు**
- **కె. ఎస్. జవహర్**

సజ్జలకు రామకృష్ణారెడ్డికి సాంబార్ అన్నం మీద ఉన్న శ్రద్ధ సబ్జెక్ట్ పై ఉండదు. తానే అపర మేధావినన్నట్టు అడ్డగోలుగా మాట్లాడటం తప్ప ఆయన మాటల్లో అసలు విషయం ఉండదు. జగన్ కి ఉన్న పిచ్చి ముదిరి చంద్రబాబుపై రోజుకొక అక్రమ కేసు పెడుతున్నారు. ఇసుకలో రూ. 40 వేల కోట్లు దోపిడి చేసిన జగన్ రెడ్డి చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టడం సిగ్గుచేటు. సామాజిక న్యాయం అంటూ సంకలు గుద్దుకుంటూ..దళిత మహిళా నేతపై అక్రమ కేసు పెట్టడం ఏ సామాజిక న్యాయం? ఉచిత ఇసుక రద్దు చేసి, 40 లక్షల మంది కార్మికుల్ని రోడ్డున పడేసి 160 మంది భవన నిర్మాణ కార్మికుల్ని బలిగొన్న దుర్మార్గుడు జగన్ రెడ్డి. ఇసుకను మీరు దోచేసి ఉచితంగా ఇసుక ఇచ్చిన చంద్రబాబుపై అక్రమ కేసు సిగ్గనింపించటం లేదా? బడుగు, బలహీన వర్గాలకు ఉచితంగా ఇసుక ఇవ్వటమే చంద్రబాబు చేసిన తప్పా? టీడీపీ హయాంలో ఏపీ.ఎం.డీ.సీని నోడల్ ఏజెన్సీగా నియమించి, దానిద్వారా మహిళా సమాఖ్యలకు ఇసుక రీచ్ లు అప్పగించాలని.. తద్వారా వచ్చే లాభాలలో 25శాతం ఆదాయం మహిళాసంఘాలకు దక్కేలా చేయాలని ఆదేశిస్తూ జీవో - 94 ఇచ్చాం. ఈ డ్వాక్రా మహిళలలో అధిక శాతం బడుగు, బలహీన వర్గాలే. ఆ వర్గాలు ఆర్థికంగా అభివృద్ధి చెందటం ఇష్టం లేకనే నాడు జగన్, వైసీపీ నేతలు ఇసుక లో అవినీతి అంటూ తప్పుడు ప్రచారం చేశారు.

వైసీపీ పదేపదే పనిగట్టుకొని మరీ నిరాధార ఆరోపణలు ఇసుక తవ్వకాలపై చేస్తుండటంతో ఉచితంగా ప్రజలకు ఇసుక అందించాం. ఇందులో ఎలాంటి అవినీతి జరగలేదు. చంద్రబాబునాయుడి హయాంలో ఇసుకతవ్వకాలపై ఎన్జీటీ జరిమానా విధించని వైసీపీ చెబుతోంది. కానీ ఎన్జీటీ తుదితీర్పులో తాము గతంలో నియమించిన ఎక్స్ పర్ట్ కమిటీ ఇచ్చిన నివేదికతో పూర్తిగా సంతృప్తి చెందామని, ఇంకా అదనంగా ఎలాంటి నివేదికలు ఇవ్వాల్సిన పనిలేదని అభిప్రాయపడుతూ.. ఎక్స్ పర్ట్ కమిటీ చాలా స్పష్టంగా ఇసుక తవ్వకాల వల్ల పర్యావరణానికి ఎటువంటి నష్టం జరగలేదని పేర్కొంది. ఈ విషయాన్ని వైసీపీ నేతలు ఎందుకు చెప్పటం లేదు? వచ్చే ఎన్నికల్లో నిజాయితీగా గెలిచే సత్తా లేకనే జగన్ రెడ్డి కుట్ర రాజకీయాలకు తెరలేపారు. ఈ కుట్ర రాజకీయాల్ని ప్రజలు చిత్తు చేసి వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించటం ఖాయం.

## కక్షసాధింపుల్లో భాగమే

మంగళగిరి: పిచ్చి ముఖ్యమంత్రి పిచ్చి చేష్టలు..పిచ్చిపాలనపై గవర్నర్ తక్షణమే కేంద్రానికి ఫిర్యాదు చేయాలి. చంద్రబాబు. టీడీపీనేతలపై పెడుతున్న తప్పుడు కేసులన్నీ జగన్ రాజకీయ కుట్రలు.. కక్షసాధింపుల్లో భాగమే

- పిచ్చి ముఖ్యమంత్రి పిచ్చి పనులపై ప్రజలంతా ఆలోచన చేయాలి., కక్షసాధింపులే ధ్యేయంగా బతుకుతున్న జగన్ వద్ద, నిజంగా చంద్రబాబు తప్పుచేశాడనే ఆధారాలు ఉంటే, నాలుగేళ్లపాటు ఆగేవాడా? : బొండా ఉమా.
- ఇసుకాసురుడు జగన్ రెడ్డి ఇసుక దోపిడిని.. రూ.40వేలకోట్ల దోపిడీని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆధారాలతో సహా ప్రజలముందు పెట్టారన్న అక్కసుతోనే ఆయనపై ఇసుక కేసు పెట్టారు : ఆనంద్ బాబు
- నాలుగేళ్లలో టీడీపీనేతలపై.. ఇటీవల చంద్రబాబుపై పెట్టిన తప్పుడు కేసులకు సంబంధించి ఏ ఒక్క కేసులో అయినా ఈ ప్రభుత్వం ఛార్జ్ షీట్ వేసిందా.. రాజకీయ కక్షసాధింపుల్లో భాగంగా పెడుతున్న కేసులు కాబట్టే ఛార్జ్ షీట్లు వేయడం లేదు : వర్ల రామయ్య
- బొండా ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య, నక్కా ఆనంద్ బాబు, (టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు)

గతంలో దేశంలో అధ్వాన్నరాష్ట్రంగా బీహార్ పేరు చెప్పేవారని..ఇప్పుడు ఆ స్థానాన్ని ఆంధ్రప్రదేశ్ భర్తీ చేసిందని, రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ఒక పిచ్చివాడు వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్ని.. ప్రతిపక్షాలను వేధిస్తున్న తీరుని గురించి పక్క రాష్ట్రా లు కథలుకథలుగా చెప్పుకుంటున్నాయని నిజంగా ఇది ఏపీ ప్రజలకు సిగ్గుచేటని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు.

పిచ్చి ముఖ్యమంత్రి పిచ్చిపాలనపై గవర్నర్ దృష్టి పెట్టాలి. పిచ్చోడి చేతిలో రాయిగా మారిన జగన్ పాలనపై గవర్నర్ తక్షణమే కేంద్రానికి నివేదిక ఇవ్వాలి : బొండా ఉమామహేశ్వరరావు

ఒక పిచ్చివాడిని ముఖ్యమంత్రిని చేసినందుకు ఆంధ్రాప్రజలు సిగ్గుతో చచ్చిపోతు న్నారు..

డబ్బుపిచ్చి.. కక్షల పిచ్చి.. కేసుల పిచ్చి.. ఇలా ఈ పిచ్చోడి చేతిలో రాయి ఎవరిపై పడుతుందో తెలియని పరిస్థితి. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్ర బాబుపైనే రోజుకో కేసు పెడుతోంది ఈ పిచ్చి ప్రభుత్వం. చంద్రబాబు తప్పు చేసినట్టు నిరూపిస్తే అధికారులకు బహుమతులు ఇస్తానని జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తొ లినాళ్లలో ఆశపెట్టాడు. టీడీపీప్రభుత్వంలో విడుదలైన జీవోలు..ఫైళ్లు అన్నీ అధికారులతో, రిటైర్డ్ అధికారులతో కూలంకషంగా వెతికించాడు. నాలుగున్నరేళ్లు అయినా చివరకు ఎక్కడా చంద్రబాబు తప్పు చేసినట్టు నిరూపించగలిగే ఒక్కఆధారం కూడా ఈ పిచ్చిముఖ్యమంత్రికి పిచ్చి ప్రభుత్వానికి దొరకలేదు. చివరకు ఎలాగైనా చంద్రబాబుని జైలుకు పంపాలనే దురుద్దేశంతో తప్పుడు కేసులు పెట్టడానికి ఈ ముఖ్య మంత్రి సిద్ధమయ్యాడు.






S RICE TRADERS
Vijayawada
9849741984

# RAJADHNI CLASSFIED Ad. Call
9440662699, www.rajadhanivartalu.com

- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

- ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

- విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ
స్పెషాలిటీ హాస్పటల్
డా.యంఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

- చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

- డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

- శాస్త్రి బామ్ ఆయుర్
మంగళగిరి
7999959999

- రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

- వీడియో షూటింగ్
హరీష్
9666643567

- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

- గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

- మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

- ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్
అసోసియేషన్
9394139239
8143444459

- ఎల్ర్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

- ఐవిస్ ఇ-సర్వీలియన్సు
కంపెనీ
మంగళగిరి
040-40038590

- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

- చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల
పరస్పర సహాయ సహకార
గృహనిర్మాణ సంఘం
0866-2452129

- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

- యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్
001-2489965595

- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి
సంఘం లిమిటెడ్
08645-275239

- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

- నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

- అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహీంపట్నం
9502727306

- ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
0863-999999

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

- జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

- జ్ఞానానందం
ఐనవోలు చర్చ్
8790878542

- Centuriaon University
Rollavaka , AP
9840015963

- NOVOTEL
VIJAYAWADA
0866-6688999

- Crystal Constructions
GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
Mangalagiri
9440662699

- అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

- SPRITS Colleges
Kadapa
9848664650

- Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

- Bismilla Biryani Point
Tadepalli
6300096288

- VIVA School
Nambur
0866 668 8999

- K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

- Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

- Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

- Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

- Hotel Ilapuram
Vijayawada
0866-2575251

- IVY Overseas
Vijayawada
73375 55680

- AICA Events
9133133688

- Lemontree Premier
Vijayawada
0866-6919999

- Manipal Hospitals
Vijayawada
0866-2469700

- Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

- REDEFINE HR
CHENNAI
9440 63553

- Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

- Rushad Opticals
Mangalagiri
99667 87654

- Madeena Trading Company
Vijayawada
9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237;
Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan